క్లుప్తంగా

విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వజ్రపుకొత్తూరు: మండలంలోని పెద్దమురహరిపురం ఉన్నత పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను ఆ గ్రామ సర్పంచ్ జి.వసంతరావు గురువారం సత్కరించారు. విద్యార్థులు ఐశ్వర్య, కళిశెట్టి వైశాలి, గొరకల లిఖితలు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం గ్రామానికి గర్వకారణమన్నారు. వీరిని ప్రతీ విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం సతీష్‌కుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జి.తిరుపతిరావు, ఉపాధ్యాయులు బొర్ర గున్నయ్య, బత్తిని అన్నపూర్ణ, నాగభూషణరావు, నారాయణరావు, వెంకటరమణ, శివప్రసాద్, తుల సీదాసు తదితరులు పాల్గొన్నారు.

టీబీపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సచివాలయ సిబ్బంది

సోంపేట: టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు. సోంపేట సచివాలయం-3 పరిధిలో టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సూపర్‌వైజర్లు ఎన్.విక్రమ్, బి.సీత వ్యాధి లక్షణాలు తెలియజేసి, వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనుమానం వస్తే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు



వాహన తనిఖీలు చేపడుతున్న పోలీసులు

కవిటి: మోటార్ వెహికల్ చట్టాన్ని వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ అతిక్రమించొద్దని కవిటి ఎస్ఐ వి.రవివర్మ స్పష్టం చేశారు. గురువారం కవిటి బస్టాండ్‌లో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. సవరించిన మోటారు వాహనాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అపరాధ రుసుము తప్పదని హెచ్చరించారు. అన్ని పత్రాలు సక్రమంగా ఉండేలా వాహనదారులు చూసుకోవాలన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఆశ్రమ పాఠశాల పరిశీలన



పాఠశాలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి శ్రీనివాసరెడ్డి

మందస: మండలంలోని బుడంబో గిరిజన ఆశ్రమ పాఠశాలను మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ కార్యక్రమం నిర్వహణ ఫోటోలు, వీడియోలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు ఎంపీడీవో వెంకటరమణ, ఏపీఎం పైడి కూర్మారావు, ఏపీవో హరికృష్ణ తదితరులు ఉన్నారు.

తొలకరి హర్షం..!

- వర్షాలు కురుస్తుండడంతో ఉద్దానం రైతుల ఆనందం
- కొబ్బరి పనుల్లో బిజీబిజీ
- అధిక దిగుబడులపై అధికారుల సూచనలు



కొబ్బరి తోటలో పశువుల ఎరువు



కొబ్బరి తోటల్లో ట్రాక్టర్‌తో దుక్కు

ఇచ్ఛాపురం రూరల్: ప్రస్తుతం తొలకరి వర్షాలు కురుస్తుండడంతో మరో కోనసీమగా పిలిచే ఉద్దానం ప్రాంతంలో రైతులు కంచెలు వేయడం, ఎరువులు జల్లడం, దుక్కులు దున్నడం వంటి పనుల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. గత రెండేళ్లుగా సరైన వర్షాలు లేకపోవడంతో దిగుబడులు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. అయితే ఈ ఏడాది జూన్ నెలాఖరు నుంచి తొలకరి జల్లులు కురుస్తుండటంతో కొబ్బరి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట మండలాలతో పాటు వజ్రపుకొత్తూరు, మందస, రణస్థలం, లావేరు మండలాల్లో సుమారు 17,540 ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. ప్రస్తుతం కొబ్బరి రైతులు శాస్త్రీయమైన ఆధునిక సేద్యంవైపు మొగ్గు చూపుతున్నారు.

దుక్కుల్లో బిజీ బిజీ

వర్షాలు కురుస్తుండడం వలన కొబ్బరి తోటల్లో నీరు నిల్వ అవుతుండడంతో రైతులు ట్రాక్టర్లు, నాగళ్లతో దుక్కులు చేపడుతున్నారు. దుక్కులకు ముందు కొబ్బరి దిగుబడి సాధించాలని కొబ్బరి తోటల్లో వ్యర్థ పదార్థాలైన కంపోస్టు ఎరువు, పశువుల ఎరువు(గెత్తం), మేక, గొర్రెల మలములతో పాటు పూడిక మట్టిని కొనుగోలు చేస్తూ తోటల్లో వేస్తున్నారు. ప్రస్తుతం ట్రాక్టర్ ట్రక్కు ఎరువు సుమారు రూ.3 వేల ధర పలుకుతోంది. కొబ్బరిలో అధిక దిగుబడి సాధించాలంటే నత్రజని, భాస్వరం, పొటాషియం అనేది కొబ్బరికి చాలా అవసరమని ఉద్యావన అధికారులు చెబుతున్నారు. దీనికోసం రైతులు సేంద్రియ ఎరువులు, రసాయన ఎరువులను కొబ్బరి తోటలకు ఉపయోగిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. దీనివలన 20 నుంచి 30 శాతం వరకు కొబ్బరి కాయ దిగుబడి అధికంగా ఉంటుందని, కాయ సైజు పెరగడంతో పాటు నూనె దిగుబడి బాగా ఉంటుందని ఉద్యానవన శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. పొటాషియం వలన కొబ్బరిలో చీడపీడలను అరికట్టవచ్చని స్పష్టం చేస్తున్నారు. ఎరువులను జూన్, జూలై, అక్టోబర్, నవంబర్ నెలల్లో రెండు సార్లు కొబ్బరి తోటల్లో వేయడం వలన కొబ్బరి దిగుబడి చాలా బాగుంటుంది. కొబ్బరి చెట్టు కాండంకు మూడు అడుగుల దూరంలో చెట్టు చుట్టూ గాడి చేసి ఎరువులను చల్లి దాన్ని మట్టితో కప్పి నీరందిస్తే మేలు జరుగుతుందని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ప్రస్తుతం ఉద్దానం రైతులు కొబ్బరికి ఉప్పు వేయడం, వేర్లు నరికి వేయడం వంటి చర్యలకు పాల్పడడం శాస్త్రీయ పద్ధతులు కావని, దీనివలన కొబ్బరికి ఎటువంటి లాభాలు కలిగే అవకాశాలు లేవని చెబుతున్నారు.

వేర్లు తెగిపోయే ప్రమాదం

రైతులు కొబ్బరి తోటల్లో ట్రాక్టర్‌తో దుక్కులు దున్నే సమయంలో కొబ్బరి చెట్టుకు దగ్గరలో దుక్కులు చేయడంతో కొబ్బరి వేర్లు తెగిపోయే ప్రమాద ఉందని ఉద్యానవన అధికారులు చెబుతున్నారు. దీని వలన గ్యానోడెర్మా వ్యాప్తి చెందే అవకాశంతో పాటు ఎర్రముక్కు, నల్లముక్కు పురుగులు అటాక్ చేసే అవకాశం అధికంగా ఉందని హెచ్చరిస్తున్నారు. దుక్కులు దున్నే సమయంలో కొబ్బరి చెట్టుకు సుమారు మూడు అడుగుల దూరంలో దుక్కు చేసుకుంటే కొబ్బరి చెట్టుకు మేలు జరుగుతుందని చెబుతున్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి



ప్రస్తుతం కురుస్తున్న తొలకరి వర్షాలు ఉద్యానవన రైతులకు ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ సమయంలో రైతులు కొబ్బరి తోటల్లో దుక్కులు దున్నడం, పచ్చిరొట్ట, సేంద్రియ ఎరువులు వేయడం చేస్తే పోషకాలు క్రమేపీ పెరిగి, కొబ్బరి మొక్కలు ఏపుగా పెరిగేందుకు అవకాశం ఉంది. రైతులు యాజమాన్య పద్ధతులు పాటించడం వలన మేలు జరుగుతుంది.

– పి.మాధవీలత, ఉద్యానవనశాఖాధికారి, ఇచ్ఛాపురం నియోజకవర్గం

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

టెక్కలి రూరల్: కోటబొమ్మాళి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టెక్కలి విద్యుత్ శాఖ ఈఈ జి.శంకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నీలంపేట గ్రామంలోని 11 కేవీ ఫీడర్ మరమ్మతుల పనుల్లో భాగంగా కిష్టుపురం, నీలంపేట, తాటిపత్తి, విశ్వనాథపురం, పట్టుపురం, మహాసాహెబుపేట, బోరుమజ్జిపాలెం, సోమనాథపురం, కుర్మానాథపురం తదితర గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

టెక్కలి: మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ జి.శంకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టెక్కలి టౌన్-1, కె.కొత్తూరు, రావివలస, లింగాలవలస, తలగాం, బన్నువాడ, టెక్కలి టౌన్-2, విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే కోటబొమ్మాళిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పేర్కొన్నారు. 11కేవీ ఏహెచ్‌క్యూ ఫీడర్ పరిధిలో కోటబొమ్మాళి, సీతన్నపేట, దుర్గంపేట, ఉప్పరిపేట, బెంజీరుపేట తదితర గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని వజ్రపుకొత్తూరు, మంచినీళ్లపేట, పల్లిసారధి, బెండి, పూండి, పాతటెక్కలి, దేవునల్తాడ పరిసర గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని పలాస విద్యుత్ శాఖ ఈఈ యజ్ఞేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు ఆయా ఫీడర్ల పరిధిలో చెట్లు కొమ్మలు తొలగింపు, సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

సోంపేట: మండలంలోని బుసాభద్ర సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యజ్ఞేశ్వరరావు తెలిపారు. బుసాభద్ర, మాకన్నపురం, పాత్రకొండ, ఎం.జీపురం పంచాయతీల్లోని గ్రామాలు, కంచిలి మండలంలోని జలంత్రకోట, శాసనాం, నువాగడ, గోకన్నపురం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

సరిహద్దు గ్రామాల సమస్యలను పరిష్కరించాలి



అందోళన చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు, ఆదివాసీ గిరిజన నాయకులు

మందస:

ఆంధ్ర, ఒడిశా సరిహద్దు గ్రామాల సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీ గిరిజన సంఘం మందస మండల అధ్యక్షుడు సవర గురునాథ్, కార్యదర్శి సవర పాల్గుణరావు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజలతో కలిసి గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరిహద్దు ప్రాంత గ్రామాలైన సాబకోట, చీపి, బుడార్‌సింగి, మాణిక్యపట్నం, మధ్యకళ్లు, దాల్సరి, కొండమేర, గుడ్డికోల గ్రామాలు తరతరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని, ఆయా గ్రామాల్లో ప్రభుత్వ ఆస్తులు కబ్జాలకు గురయ్యాయని వాపోయారు. అలాగే సరిహద్దు ప్రాంతంలో ఉన్న గ్రామాలు అనేక వివాదాలతో అభివృద్ధికి నోచుకోవడం లేదని అవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, ఏపీ రైతు సంఘ జిల్లా కార్యదర్శి కె.మోహన్‌రావు, జీడిరైతు సంఘ నాయకులు తెప్పల అజయ్‌కుమార్, సీఐటీయూ నాయకులు ఎస్.గణపతి, ఆదివాసీ నాయకులు కైలాస్, తుంబేస్, వాసు తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటి కాలువ ఆక్రమణ



మురుగు నీటి కాలువపై అక్రమ నిర్మాణాలు

టెక్కలి: మేజర్ పంచాయతీ పరిధి కంద్రవీధిలో మురుగు నీటి కాలువను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. గత కొంతకాలంగా మురుగు నీటి కాలువ సక్రమంగా లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల కాలువ నిర్మాణం చేపట్టారు. అయితే ఈ కాలువను ఆక్రమిస్తూ కొంతమంది దుకాణాలు ఏర్పాటు చేయడం, మరి కొంతమంది ఏకంగా మరుగుదొడ్లు నిర్మాణం చేయడంతో స్థానికులు నిలదీస్తున్నారు. అధికారులు స్పందించి కాలువపై అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోరుతున్నారు.

పట్టణానికి చేరిన కలశ యాత్ర



కలశ యాత్రకి స్వాగతం పలుకుతున్న యాదవ సంఘం పెద్దలు

ఇచ్ఛాపురం: అఖిల భారత యాదవ మహాసభ అధ్వర్యంలో తలపెట్టిన రేజాంగ్ లా కలశ యాత్ర గురువారం ఏఎస్‌పేట వద్దకు చేరుకుంది. ఈ మేరకు యాదవ పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాదవ మహాసభ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మహేశ్వరి యాదవ్ మాట్లాడుతూ అహిర్ రెజ్మెంట్ తిరిగి పునః ప్రారంభించేందుకు దేశం మొత్తంగా లక్ష కిలోమీటర్ల కలశ యాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్‌లో బీహార్‌లో ప్రారంభించిన ఈ యాత్ర ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా మీదుగా ఆంధ్రాకు చేరుకుంది. ఈ యాత్ర కొనసాగిస్తూ తమిళనాడు బోర్డర్ సమీపంలో ముగింపు చేయనున్నారని వివరించారు. కార్యక్రమంలో బి.దత్తాత్రేయ యాదవ్, నాగమల్లేశ్వరి, కె.రామారావు, సాలిన డిల్లీయాదవ్, తవిటయ్య, మహేష్, కురయ్య, లోహిదాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి



కాశీబుగ్గ: అన్నసమారాధనలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దువ్వాడ శ్రీధర్ తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం షిరిడీ సాయి ఆలయంలో భక్తులు



కాశీబుగ్గ: షిరిడీ సాయిబాబాకు పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు తదితరులు



టెక్కలి: శంభానవీధిలో పూజలు చేస్తున్న భక్తులు



సోంపేట: బెంకిలి కురాస్వామి ఆశ్రమం వద్ద యోగా గురువును సన్మానిస్తున్న యోగా బృందం



కాశీబుగ్గ: రామానందస్వామిని సత్కరిస్తున్న భక్తులు



ఇచ్ఛాపురం: పురుషోత్తపురం సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

జిల్లాలోని ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో గురు పౌర్ణమిని వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీనిలో భాగంగా గురువులు, అర్చకులకు పాదపూజ చేశారు. షిర్డీ సాయి, పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

దగా ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి



కన్నేవలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీపై ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

టెక్కలి: సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిన దగా కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హెచ్.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బాబూ ష్యూరిటీ – మోసం గ్యారంటీ కరపత్రాలను పంచిపెట్టారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రజలకు చేసిన మోసాలను గుర్తు చేశారు. అలాగే ఈనెల 12న టెక్కలిలో జరగనున్న బాబూ ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమానికి తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సత్తారు సత్యం, నాయకులు టి.కిరణ్, ఎం.గణపతిరావు, ఆర్.జయమోహన్, కె.అజయ్, పీత రమణబాబు, కె.జీవన్, బర్ల కార్తీక్, ఎస్.అప్పలస్వామి, ఆట్ల రాహుల్, ఆర్.మురళీరెడ్డి, ఎం.కృష్ణ, మెండ భాస్కర్, బి.రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

ఈనెల 12వ తేదీన టెక్కలిలో నిర్వహించనున్న బాబూ ష్యూరిటీ – మోసం గ్యారంటీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఈ మేరకు టెక్కలి, కోటబొమ్మాళి మండలాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. కోటబొమ్మాళి మండలంలో జెడ్పీటీసీ దుబ్బ వెంకట్రావు, మండల కన్వీనర్ ఎస్.హేమసుందర్‌రాజు ఆధ్వర్యంలో మాసాహెబ్‌పేట, కన్నేవలస పంచాయతీల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో అన్నెపు రామారావు, డి.రామకృష్ణారెడ్డి, పేడాడ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం మోసాలను నిలదీయాలి

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన మోసాలను నిలదీయాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ కోరారు. గురువారం టెక్కలి పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన టెక్కలిలో నిర్వహించనున్న బాబూ ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. స్థానిక ఆదిత్య కల్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్న కార్యక్రమానికి శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, జిల్లా పరిశీలకుడు కుంభా రవిబాబు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తమ్మినేని సీతారాం తదితరులు హాజరవుతారని వెల్లడించారు. అలాగే నూతనంగా నియమితులైన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల ప్రతినిధులు హాజరవ్వాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల నియామకాలు

టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల మండల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఆదేశాలు జారీ చేశారు.

మండలం : టెక్కలి

విభాగం	అధ్యక్షుడు
యువజన విభాగం	రామపాత్రుని మోహన్ రావు(మురళీరెడ్డి)
మహిళా విభాగం	పోలాకి లక్ష్మి
రైతు విభాగం	గేదెల జోగారావు
బీసీ సెల్	దివ్వల కామన్న
ఎస్సీ సెల్	ఉర్జాన శంకర్రావు
ఎస్టీ సెల్	బందపల్లి రాకేష్
మైనార్టీ సెల్	గోపినాథ్ బెహరా
క్రిస్టియన్ మైనారిటీ సెల్	జానకిరామయ్య
విద్యార్థి విభాగం	పోలాకి శివ
పంచాయతీరాజ్ విభాగం	పొట్నూరు అప్పలనాయుడు
ఆర్‌టీఐ విభాగం	బద్ద రమేష్
వలంటీర్స్ విభాగం	బమ్మిడి రాజు
వాణిజ్య విభాగం	బొల్ల భాస్కరరావు
చేనేత విభాగం	గుంట్రోతు సునీల్‌కుమార్
ట్రేడ్ విభాగం	నాగళ్ల శంకరరావు
అంగన్‌వాడీ విభాగం	పులిబంద లక్ష్మి
సాంస్కృతిక విభాగం	కిల్లి చంద్రయ్య
సోషల్ మీడియా విభాగం	మోదుగువలస రమేష్
దివ్యాంగుల విభాగం	బగాది మాధవరావు
ప్రచార విభాగం	ధవళ శివరంగబాబు

మండలం: కోటబొమ్మాళి

యువజన విభాగం	మెండ జగన్నాథరావు
మహిళా విభాగం	మెట్ట ఈశ్వరమ్మ
రైతు విభాగం	నేతింటి అప్పలస్వామి
బీసీ సెల్	కళ్లి విశ్వనాథరెడ్డి
ఎస్సీ సెల్	కాళ్ల గణపతిరావు
ఎస్టీ సెల్	మెట్టు వాసు
మైనార్టీ సెల్	షేక్ రాజు
క్రిస్టియన్ మైనారిటీ సెల్	పంకు ప్రభావతి
విద్యార్థి విభాగం	సనపల పవన్‌కుమార్
పంచాయతీరాజ్ విభాగం	సంపతిరావు వెంకటరమణమూర్తి
ఆర్‌టీఐ విభాగం	గుంట సోమేశ్వరరావు
వలంటీర్స్ విభాగం	ఇర్రి చిరంజీవులు
వాణిజ్య విభాగం	సకలాభక్తుల శ్రీనివాసరావు
చేనేత విభాగం	యర్ర అప్పారావు
ట్రేడ్ విభాగం	హనుమంతు గిరి
అంగన్‌వాడీ విభాగం	బోని లక్ష్మి
సాంస్కృతిక విభాగం	పొన్నాడ మోహన్‌రావు
సోషల్ మీడియా విభాగం	పెట్ట శ్రీనివాసరావు
దివ్యాంగుల విభాగం	పంకు రామమ్
ప్రచార విభాగం	బల్లి కామరాజు

మండలం : నందిగాం

యూత్‌వింగ్	కణితి గిరిబాబు
మహిళా విభాగం	పూడి ఆశారాణి
రైతు విభాగం	నందిగాం శ్యామసుందరరావు
బీసీ సెల్	పిన్నింటి జయరాం
ఎస్సీ సెల్	యొరుమొకు సోమేశ్వరరావు
ఎస్టీ సెల్	పెద్దింటి జగదీష్
మైనారిటీ సెల్	రాగచంద్రపండా
క్రిస్టియన్ మైనారిటీ సెల్	లిమ్మ అశోక్‌కుమార్
స్టూడెంట్ విభాగం	గరికి దేవేంద్రరెడ్డి
పంచాయతీరాజ్ విభాగం	తమిరె రాజు
ఆర్‌టీఐ విభాగం	కంచరాన శ్రీధర్
వలంటీర్ విభాగం	పాడి నూకరాజు
వాణిజ్య విభాగం	రత్నాల చిట్టిబాబు
వీవర్స్ విభాగం	బొచ్చు కృష్ణారావు
వైఎస్సార్ టీయూసీ	పాలవలస రఘుపతి
అంగన్‌వాడీ విభాగం	అరుణ బందాపు
సాంస్కృతిక విభాగం	పొందర కేశవరావు
సోషల్ మీడియా విభాగం	కొంచాడ అజయ్‌కుమార్
దివ్యాంగ విభాగం	బొడ్డాపు విశ్వనాథం
పబ్లిసిటీ విభాగం	రోణంకి డిల్లేశ్వరరావు

మండలం: సంతబొమ్మాళి

యువజన విభాగం	దొక్కరి నీలకంఠం
మహిళా విభాగం	జోగి రాములమ్మ
రైతు విభాగం	టి.నారాయణ
బీసీ సెల్	రెయ్యి ప్రసాద్ రెడ్డి
ఎస్సీ సెల్	కూరాకులు అప్పారావు
ఎస్టీ సెల్	జి.గురుమూర్తి
ముస్లిం మైనారిటీ సెల్	షేక్ మదీన్
క్రిస్టియన్ మైనారిటీ సెల్	పీస పాపారావు
విద్యార్థి విభాగం	సిర్లాపు నరేష్
పంచాయతీరాజ్ విభాగం	పల్లి రామారావు
ఆర్టీఐ విభాగం	ముద్దపు ఆనందరావు
వలంటీర్ విభాగం	వాదాల దుర్గారావు
వాణిజ్య విభాగం	గుడ్ల చంద్రభూషణ్
వీవర్స్ విభాగం	పప్పు అప్పన్న
వైఎస్సార్ టీయూసీ	కమ్మకట్ల మధుసూదన్‌రావు
అంగన్‌వాడీ విభాగం	చింతాడ రమణమ్మ
సాంస్కృతిక విభాగం	సురాడ రాజారావు
సోషల్ మీడియా విభాగం	తిప్పన మణికంఠ రెడ్డి
దివ్యాంగుల విభాగం	బడగల అయ్యమ్మ నాయుడు
పబ్లిక్ సిటీ వింగ్	మండపాక నర్సింగరావు

బాధ్యతల స్వీకరణ



అధ్యాపకులతో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

ఇచ్ఛాపురం టౌన్: పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా కె.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన రవీన్‌కుమార్ పాడి ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం దుర్యోధన, శివకుమార్, సీతమ్మ, నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, లోకేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

అన్నదాత సుఖీభవ వర్తింపజేయండి



వినతిపత్రం అందజేస్తున్న బూర్జపాడు రైతులు

ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడు పంచాయతీలో 460 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించడం లేదని, అధికారులు తమకు పథకాన్ని అందజేయాలని కోరుతూ ఆ పంచాయతీ రైతులు కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ ఆహ్మద్‌లకు వినతిపత్రం అందజేశారు.

విద్యతోనే సమాజం అభివృద్ధి



కంచిలి: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

విద్యతోనే సమాజం అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రుల చేతులమీదుగా మొక్కలు నాటించారు. క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని తెలియజేశారు.

– సాక్షి నెట్‌వర్క్